NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2015

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 9 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer all the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2015

## వ భాగము

1. వ్యాసం **– COMPOSITION**

1.1 ఈ క్రింది ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన దానిని ఎన్నుకొని దాదాపు 100 - 150 పదములు ఉండేటట్లు వ్రాయండి

చెవులల్లో రాళ్లు, గింజలు పెట్టుకోకూడదు. ఒక వేళ అలాంటి వస్తువులు చెవులలో చేరితే డాక్టరు సహాయంతో తొలగించండి. పెద్ద శబ్దాలు ఏర్పడినపుడు చెవులల్లో వేళ్లుగాని, దూది కాని పెట్టుకోవాలి.

ఇప్పుడు "మన చెవులు" పై ఒక వ్యాసం వ్రాయండి.

లేక OR

1.2 పూవులు పూవులు రంగుల పూవులు
పూలతోటలో పూచిన పూవులు
మంచి మంచి చేమంతి పూవులు
రంగు రంగుల గులాబి పూవులు

ఇప్పుడు "పూవులు" పై ఒక వ్యాసం వ్రాయండి

IEB Copyright © 2015

లేక OR

1.3 సూర్యుడు మనకు వెలుతురునూ,
వేడినీ ఇస్తాడు. సూర్యుడు లేకపోతే
ప్రపంచమంతా చీకటిగా ఉంటుంది.
మనుషులు, జంతువులు, పక్షులు,
చెట్లు అన్నీ సూర్యుని వెలుతురు
వల్లా, వేడి వల్లా బతుకు తున్నాయి.

పొద్దున, సాయంత్రం సూర్యుడు
పెద్దగా అందంగా కనిపిస్తాడు.
సూర్యుడు మధ్యాహ్నం నడినెత్తి
మీదికి వస్తాడు. అప్పుడు ఎండ
మండి పోతుంది.

"సూర్యుడు" పై ఒక వ్యాసం వ్రాయండి.

**[30]**

IEB Copyright © 2015

2. వ భాగము **TRANSACTIONAL**

ప్రకటనలు/ పత్రికలు/ పోస్టర్లు

ఈ క్రింది ఇచ్చిన నాలుగు(4) చిన్ననిర్వహించిన - ములము నుంచి మీరు ఏదైన మూడు(3) ములములపై వ్రాయాలి.

2.1 మీ స్నేహితులను మీ పుట్టిన రోజు పండుగకు ఆహ్వానిస్తూ ముఖ్య విషయాలను పోస్ట్ కార్డ్ పై వ్రాసి ఆహ్వానం పంపాలి

(10)

2.2 ఈ క్రింది ఇచ్చిన SMS తిరిగ సరియైన అర్థం వచ్చేటట్టు వ్రాయండి

“ఈ రోజే వచ్చాను - నేనుక్షేమం - మీరందరూ ఎలా ఉన్నారు - ఇండియా నుండి - నమస్కారములు - రేపు మా ఇంటికి రండి - ధన్యవాదములు - చూడాలని ఉంది - మిమ్ముల్ని”

(10)

2.3 మీరు మీ మామయ్యని చూడటానికి వెళ్ళారు. అక్కడ మీ అల్లుడు తెలుగు నేర్చుకుంటున్నారు. మీకు కూడ తెలుగు నేర్చుకోవాలని కోరిక కలిగింది. మీకు తెలుగు నేర్చుకోవటానికి కావలసిన పుస్తకముల పట్టిక మీ నాన్నగారికి వ్రాయండి

(10)

IEB Copyright © 2015

2.4 మీరు ఒక కంపెనీకి మేనేజరు. మీరు అత్యావసరమైన మీటింగ్‌కి వెళుతూ మీ గుమాస్తాకి ఆ రోజు వచ్చిన ఉత్తరములు అన్నీ తీసుకొని రమ్మని, ఆ రోజు అప్పాయింట్‌మెంట్స్ అన్నీ రద్దు చేయమని మరియు వచ్చేటప్పుడు బ్యాంక్ నుండి రెండువేలు తీసుకొని రమ్మని చెప్తూ, ఒక గమనిక ఉత్తరం (short note) వ్రాయండి.

(10)

**[30]**

## 3. వ భాగము

## ఈ క్రింది ఇచ్చిన "మా బడి" గురించి చదివి దానిని 1/3 వంతుకు తగ్గించి వ్రాయండి :

### మా ఇల్లు



నా పేరు రమ. నేను రెండవ తరగతి చదువుతున్నాను. మా ఇల్లు చాలా అందంగా ఉంటుంది. మా ఇంట్లో మా అమ్మ నాన్న, నేను తమ్ముడు ఉంటాం. మా అమ్మా నాన్న మమ్మల్ని ఎంతో ముద్దుగా చూసుకుంటారు. మా నాన్న బొమ్మలు ఇస్తారు. మేము వాటితో ఆడుకుంటాం. అమ్మ మిఠాయిలు పెడుతుంది. వాటిని ఇంట్లో అందరం తింటాం.

మా ఇంటి వెనక పెరడు ఉంది. అందులో రకరకాల పూలమొక్కలు ఉన్నాయి. అవి రోజూ పూలు పూస్తాయి. కొబ్బరి చెట్లూ, జామ చెట్లూ కూడా ఉన్నాయి. కొబ్బరి బోండాలు, జామ పండ్లు అంటే మాకెంతో ఇష్టం.

మా ఇంటి పెరట్లో ఒక బావి ఉంది. మేము రోజూ ఆ బావిలోని నీళ్ళు తోడి పూలమొక్కలకూ, చెట్లకూ పోస్తాం. కూరగాయల మొక్కలు కూడా పెరట్లో పెంచుతాం. బెండకాయలు, టమాటాలు, వంకాయలు, చిక్కుడు కాయలు బాగా కాస్తాయి. తోటకూర, గోంగూర, మెంతికూర కూడా పెరట్లో పెరుగుతాయి.

మా ఇంటి ముందు పెద్ద వేప చెట్టు ఉంది. మేము దాని నీడలో ఆడుకుంటాం. అందుకే మా ఇల్లంటే మాకెంతో ఇష్టం.



**[20]**

IEB Copyright © 2015

4. వ భాగము

4.1 "సింహము - కుందేలు" కథను చదివి ఈ క్రింద ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

## సింహము — కుందేలు



ఒక అడవిలో ఒక సింహము ఉండెను. అది అడవిలోని అన్ని జంతువులను వేటాడి చంపి తినుచుండెను. ప్రతిరోజు అనేక జంతువులు మరణించుచుండెను. అందువలన అడవిలోని జంతువులన్నియు సభచేసి సింహముతో ఒక ఒప్పందము చేసికొన్నవి. ఆ ఒప్పందము ప్రకారము దినమునకు ఒక జంతువు చొప్పున సింహమునకు ఆహారముగా వెళ్ళుటకు తీర్మానించినవి. అప్పటి నుండి ప్రతిరోజు ఒక జంతువు సింహమునకు ఆహారముగా వెళ్ళుచుండెను.

ఇట్లు కొంతకాలము జరిగెను. ఒకనాడు కుందేలు వంతు వచ్చినది! కుందేలు చాల చిన్న జంతువు. అయినను అది తన బుద్ధి బలముతో సింహమును మోసముచేసి చంపదలచెను. సింహపు బారినుండి తప్పించుకొనుటకై

ఆది ఒక ఉపాయమును ఆలోచించెను. కుందేలు చాల ఆలస్యముగ సింహము కడకు వెళ్ళెను సింహము మిక్కిలి ఆకలిలో ఆలస్యమైన దనెడు కోపముతో గర్జించు చుండెను

అప్పుడు కుందేలు గడగడ వణకుచు "మహాప్రభూ! నేను సరిగా వేళకు బయలుదేరితిని. అడవిమధ్యలో నన్ను మరియొక సింహము అడ్డగించి నది. నేను మీ పరాక్రమమును గురించి చెప్పితిని. అందులకు ఆ సింహము "మందమతి! ఈ అరణ్యమున నేను కాక మరియొక సింహమున్నదా! అట్లయిన మీ రాజును పిలుచుకొనిరమ్ము" అని చెప్పినది. ఏమ్మాట నేను ఎట్లో తప్పించు కొని వచ్చితిని. కనుకనే ఇంత ఆలస్యమైనది." అని పలికినది.

అందులకు ఆ సింహము కోపించి, "వెంటనే ఆ సింహము కడకు నన్ను తీసికొని పొమ్ము. ఎవరు పరాక్రమ వంతులో తేల్చెదను." అని పలికెను. కుందేలు ఆ సింహమును ఒక పాడుబడిన నూతివద్దకు తీసికొని వెళ్ళినది. ప్రభూ. ఆ సింహము ఇందులోనే ఉన్నది" అని బావిలోనికి చూపినది. అది బావి నీటిలో తన నీడను చూచి మరియొక సింహమని తలచి దానిని చంపుటకు బావిలోకి దూకి మరణించినది. అప్పటినుండి అడవిలోని జంతువులకు సింహపుబాధ తప్పినది. కుందేలు బుద్ధిబలమునకు అన్నిజంతువులు మెచ్చు కొన్నవి.

నీతి : ఈ కథవలన "దేహబలము కన్న, బుద్ధిబలమే గొప్ప" అను నీతిని తెలిసికొను చున్నాము.

## ప్రశ్నలు

IEB Copyright © 2015

4.1.1 సింహము జంతువులను ఎట్లు బాధించుచుండెను ? (2)

4.1.2 జంతువులు సింహముతో ఏమని ఒప్పందము చేసికొన్నవి ? (2)

4.1.3 సింహము కుందేలుపై ఎందుకు మండిపడెను ? (2)

4.1.4 కుందేలు సింహమును ఎట్లు చంపించెను ? (2)

4.1.5 ఈ కథవలన తెలియు నీతి ఏమి ? (2)

4.2 ఈ క్రింది ఇచ్చిన పదములకు మీ సొంత మాటలతో వ్రాయండి .

4.2.1 ఆలస్యము (2)

4.2.2 ఉపాయము (2)

4.2.3 గర్జించు (2)

4.2.4 తీర్మానము (2)

4.2.5 మరణించు (2)

**[20]**

**Total: 100 marks**

IEB Copyright © 2015